విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 2, సెప్టెంబర్ 2024 | 8 పేజీలు

ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించండి :కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారి నుండి వచ్చిన ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని కమిషనర్ వై ఓ నందన్ అధికారులకు ఆదేశించారు. ఆదివారం ఉదయం విజిట్లో భాగంగా గత రెండు రోజులుగా కురుస్తున్నటు వంటి వర్షం కారణము వలన కడప నగరం నందు లోతట్టు ప్రాంతాల వద్ద నిలిచిన వంటి నీరు నిలువ ఉన్న ప్రాంతాలను డ్రోన్ ద్వారా ఆ యొక్క పట్టికను చేయిస్తూ ఆ యొక్క ప్రాంతం నందు నీరు నిలువ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డిపార్ట్మెంట్,ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు, ఆర్టీసీ బస్టాండ్ వద్ద నీరు నిలువ ఉండడంతో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ వారితో ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభం -2లో

- కరుణించిన శ్రావణం..
- ఊపిరి పీల్చుకున్న రైతాంగం
- పొంగిపొర్లుతున్న వాగులు.. వంకలు

దంచికొడుతున్న..
వర్షాలు

విశాలాంధ్ర-పులివెందుల: వర్షాలకు నెలవైన శ్రావణమాసం కాస్త కరుణించడంతో రైతాంగం ఊపిరి పీల్చుకుంది. జిల్లా అంతటా వానలు దంచికొడుతున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కానీ పులివెందుల నియోజకవర్గంలో మాత్రం అంతంత మాత్రంగానే వానలు -2లో

ఓపిక పట్టండి..

రాబోవు కాలం మనదే: మాజీ సీఎం జగన్

-4లో

బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం
నిషేదం

- గంజాయి విక్రయాలపై దాడులు...
- గత నెల రోజుల్లో 2096 మందిపై కేసులు నమోదు

: ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర-కడప : జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యం లో ఆగస్టు నెలలో పలు నేరాలపై ముమ్మరంగా దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయడంతో పాటు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, గంజాయి విక్రయాలు, గ్యాంబ్లింగ్, మట్కా నిర్వహకులపై దాడులు, ఇసుక అక్రమ రవాణా, అక్రమ మద్యంపై దాడులు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గత నెల రోజుల్లో జిల్లా పోలీస్ శాఖ పనితీరుపై గణాంకాలను ఆదివారం జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు విడుదల చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై పోలీస్ సిబ్బంది గస్తీ తిరుగుతూ ముమ్మరదాడులు నిర్వహించి గత నెల రోజుల్లో 2096 మందిపై -5లో

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని , క్రీడలుమానసిక ఉల్లాసానికి దోహదపడతాయని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియ ర్ కళాశాల గ్రౌండ్ నందు 2వ సౌత్ జోన్ "టార్గెట్ బాల్" ఛాంపియన్షిప్ 2024-25 మెన్ అండ్ ఉమెన్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, -5లో

నేడు పాఠశాలలకు సెలవు

కలెక్టర్ శివశంకర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఈ సోమవారం (సెప్టెంబర్ 2వ తేది) జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు, జూనియర్ కళాశాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. భారీ వర్షాలు రావచ్చుననే వాతా వరణ శాఖ హెచ్చ రిక నేపథ్యంలో ముం దస్తు చర్యల్లో భాగంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళా శాలకు, ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు, జూని యర్ కళాశాలకు సెలవు ప్రకటించామని ఉత్తర్వులను సంభందిత యాజమాన్యాలన్ని విధిగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.

అంగళ్ళలో ఉద్రిక్తత

- ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి గోబ్యాక్.. దిష్టిబొమ్మ దగ్ధం

తంబళ్లపల్లి గడ్డపై ఎమ్మెల్యేను అడుగు పెట్టనివ్వం : తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జి జయ చంద్రారెడ్డి -5లో

నూతన మలాలమ్మ గుడికి పూజలు

విశాలాంధ్ర- రామాపురం: మండలంలోని కసి రెడ్డి గారి పల్లి పంచాయతీ సూర్యనారాయణ పురంలో ఆదివారం నూతనంగా నిర్మించిన శ్రీ మల్లాలమ్మ తల్లికి గ్రామ ప్రజలు ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేదర్ల కులదేవత శ్రీ మల్లాలమ్మ తల్లి కి గ్రామంలోని ప్రతి ఒక్కరు పొంగు బాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ గ్రామం లోని మేదర కులస్తులు అందరూ ఉపవాసాలతో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేఖం నారా యణ, బండారు తిమ్మారెడ్డి, చిట్టి రెడ్డయ్య, ఎస్ .కృష్ణయ్య, మావిళ్ళ పల్లి శివయ్య, రఘురాం, కడవ కూటి సుబ్బ రాయుడు, బంకుసుబ్బయ్య, రంగస్వామి, నాగరాజు, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటు వంటి సం ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి మన ఆల్ఇండియా స్టూడెంట్ యూనియన్ డిమాండ్ చేశారు. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో గర్ల్స్ బాత్రూంలో హిడెన్ కెమెరాలు ఏర్పాటు చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ యూనియన్ మండల కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు విలేకరులతో మాట్లాడుతూ ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజులు మాట్లాడు తూ... కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ గర్ల్స్ వాష్ రూమ్ లో హిడెన్ కెమెరాలు ఉన్నాయని వారం రోజుల క్రితం హాస్టల్ విద్యార్థులు యాజమాన్యానికి చెప్పినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టకుండా విచారణ జరపడానికి నెల సమయం కావాలంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం సిగ్గుచేటని ఇందులో సీనియర్ విద్యార్థుల ప్రమేయం ఉందా లేదా యాజమాన్యం ప్రమేయం ఉందా అనేది పూర్తిస్థాయిలో విచారణ చేసి ప్రభుత్వం వెంటనే కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కళాశాలను సీజ్ చేయాలని ఇందులో ఎంత స్థాయిలో ఉన్న వ్యక్తులైన కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ గా డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి ఘోర సంఘటనలో మళ్లీ జరగకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాజు కుమార్, నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలన దేశానికి ఆదర్శం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అన్నారా చంద్ర బాబు నాయుడు దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని తెలుగు దేశం పార్టీ కడప నగర అధ్యక్షులు స్థానపు రెడ్డి శివ కొండారెడ్డి వాణిజ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సానప రెడ్డి రవి శంకర్ రెడ్డి అన్నారు. ఆదివారం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పరిపాలన చేపట్టి 30 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేశారని హబీబుల్లా వీధి ఎన్టీఆర్ అల్లా బకాష్ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నాలుగు సార్లు చంద్రబాబు పదవి చేపట్టినారు. అనంతరం పేద ప్రజల కోసం శ్రమజీవిగా విద్యార్థిగా యువతగా ముందుకొచ్చి సేవలందిస్తున్నారు. అలాంటి వ్యక్తి చంద్రబాబు నాయుడు రాబోయే 15 సంవత్సరాలుగా మన ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు లయన్ పటాన్ ఖాదర్బాషా , అమానుల్లా షేక్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఇంతవరకు 31వ తేదీ పింఛన్లు పంపిణీ చేయడం ఒక చంద్ర బాబుకే సాధ్యమని కొనియాడారు.

పోలి కొండ ఘటనపై ప్రత్యేక బృందం దర్యాప్తు

అతికారి దినేష్ చొరవతో కదిలిన యంత్రాంగం - ఘటనపై డిప్యూటీ సిఎం సీరియస్

విశాలాంధ్ర- రాజంపేట: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజం పేట-రాయచోటి మధ్య రహ దారి లోని పచ్చని చెట్ల తో, ప్రకృతి సోయగాలతో నిండుకొని ఉన్న పులికొండ అటవీ ప్రాంతాన్ని ఇసుకాసురులు కొండలు తవ్వి ఇసుకను తోడేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా అటవీ ప్రాం తంలో వైసీపీ నేతలు చేసిన దురాఘతాన్ని జనసేన పార్టీ రాజంపేట అసెంబ్లీ సమన్వయ కర్త అతికారి దినేష్ ప్రశ్నించి అప్పటి ఆర్డీవోతో పాటు డి ఎఫ్ ఓ వివేక్ లకు ఫిర్యాదు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో ఇటీవల రాజంపేట నియోజకవర్గం లోని వరద ప్రభావిత ప్రాంతమైన అన్నమయ్య డ్యామ్ పరీవాహక ప్రాంతాల సందర్శనకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు పోవడంతో ఈ దుశ్చర్యను సీరియస్ గా తీసుకున్న డిప్యూటీ సి.ఎం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఆదివారం పులికొండ అటవీ ప్రాంతాన్ని పరిశీలనకు పంపారు. డి ఎఫ్ ఓ స్పెషల్ స్క్వాడ్ అధికారి శివకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం విచారణకు రాగా అతికారి దినేష్ వారికి పలు విషయాలు వివరించారు. పులికొండ అటవీ ప్రాంతంలో ప్రత్యేక బృందం పర్యటించి అక్కడ జరిగిన ఉదంతం మపై దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా అతికారి దినేష్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో పచ్చదనంతో నిండిన అటవీ ప్రాంతాన్ని ధనదాహంతో నాశనం చేశారని, ఈ విషయమై డి ఎఫ్ ఓ వివేక్ కు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోకపోగా తనపైనే దుర్భాషలా డారని ప్రత్యేక బృందానికి వివరించారు. ఎటువంటి అనుమతులు లేకుండా అటవీ ప్రాంతంలో కొండలను తవ్వి హుందాగా నదిలో రోడ్డు నిర్మించి దోపిడీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చర్యలు తీసుకోవడం వైసీపీ ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన అధికారులకు ఒక హెచ్చరికగా ఉంటుందని తెలియజేశారు. ప్రత్యేక బృందం మరికొన్ని రోజులు లోతైన విచారణ అనంతరం నివేదికను డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ కు సమర్పించనున్నట్లు సమాచారం.

.. వెంటనే స్పందించండి

(మొదటి పేజీ తరువాయి) పరిశీలించారు. కడప నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవలసినదిగా శానిటేషన్ విభాగ అధికారులకు మరియు ఇంజనీర్ విభాగ అధికారులకు ఆదేశించారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షానికి నగరం నందు ఎక్కడైనను నీరు నిలువ ఉండిన తక్షణమే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్, ఇంజనీరు విభాగా అధికారులకు ఆదేశించారు.అత్యవసర పరిస్థితుల కోసం, కడప మునిసిపల్ కార్పొరేషన్ కంట్రోల్ రూమ్ను 24/7 సంప్రదిం చాలని కోరారు. కంట్రోల్ రూమ్ నంబర్: 9949093772 కు ఫిర్యాదు చేయవలసిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ ఆర్టీసీ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ , అసిస్టెంట్ ఇంజనీర్, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అనుమతి తప్పని సరి

విశాలాంధ్ర-వేంపల్లి: వినాయక చవితి పర్వదినం సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్ఐ తిరుపాల్నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వినాయక చవిది పండుగ సందర్భంగా ఏర్పాటు చేసుకునే మందిరాలు, విగ్రహాల వివరాలను తప్పక అందజేయాల్సి ఉందన్నారు. అలాగే నిమజ్జనం వివరాలను కూడా తెలియజేయాలన్నారు. అన్ని వివరాలను సమర్పించిన మీదట పోలీసులు అనుమతి ఇస్తారన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసుల నిబంధనలు పాటించాలని కోరారు.

దంచికొడుతున్న వర్షాలు

(మొదటి పేజీ తరువాయి) కురుస్తున్నాయి. దాదా పు ఏడు మండలాలల్లో 20మి.మి వర్షపాత కాలేదు. అయితే ఆదివారం కూడా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ చెబుతుండటంతో కాస్త ఉపశమనం కలుగుతుందని రైతాంగం భావిస్తోంది. శుక్ర, శనివారాల్లో వైఎస్సార్ జిల్లాలో పదును వర్షాలు కురిశాయి. చాన్నాళ్ల తర్వాత వరుణుడు కరుణించడంతో రైతులు కాస్త ఊరటచెందుతున్నారు. కాగా శ్రావణమాసం వర్షాలకు నెలవంటారు. అయితే శ్రావణమాసం ముగిసే సమయానికి మెండుగా బలమైన వర్షాలు రావడంతో ఖరీఫ్లో సాగు చేసిన పంటలకు కాస్త ఊరటకలుగుతోందని రైతులు చెబుతున్నారు. విత్తనం వేసింది మొదలు నిన్నమొన్నటి వరకు చినుకుజాడలేదు. దీంతో రైతాంగం నిరుత్సాహానికి గురైంది. ఎట్టకేలకు శ్రావణమాసం ముగిసే సమయానికి పదును వానలు కురవడంతో రైతులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. సాధారణ వర్షపాతం 283.2శాతం కాగా మూడునెలలకు 291.2శాతం నమోదైనట్లు తెలుస్తోంది. అలాగే కడప జిల్లా వ్యాప్తంగా సాధారణసాగు 75169 హెక్టార్లుగా అధికారులు అంచనా వేశారు. ఈ మూడు నెలలో 34222 హెక్టార్లు సాగైంది. అంటే 34.51శాతం పంట వేశారు. ఇక శనివారం నాటికి కడప జిల్లాల్లో వివిధ ప్రాంతాలల్లో నమోదైన వర్షపాతం వివరాలిలావున్నాయి. కడప 38.2 మి.మి, అలాగే ఖాజీపేట 81.4మి.మి. ఇక మైదుకూరులో 97మి.మి చొప్పున అత్యధిక వర్షపాతం నమోదైనట్లు అధికారుల సమాచారం. జమ్మలమడుగులో 65.2, ప్రొద్దుటూరులో 90, చాపాడులో 75.2, చెన్నూరులో 68.8, కమలాపురంలో 63.4, వల్లూరులో 52.4, సిద్దవటంలో 31.4, దువ్వూరులో 43.4, యర్రగుంట్లలో 52.6, వీరపునాయునిపల్లెలో 35, కలసపాడులో 30.4, పోరుమామిళ్లలో 21.2 చొప్పున వర్షపాతం నమోదైంది. ఇక మిగిలిన మండలాలల్లో 20మి.మిలోపు వర్షపాతం నమోదైనట్లు తెలుస్తోంది. ఆదివారం కూడా వర్షం కురవడంతో ఈ శాతం మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. దంచికొట్టిన ఈ వానలు రబీలో సాగు చేసుకునే పంటలకు కాస్త ఉపయోగంగా ఉంటాయని రైతులు తెలిపారు. పులివెందుల ప్రాంతంలో అంతంత మాత్రంగానే వర్షాలు కురిశాయి. జిల్లా అంతటా పదును వానలు కురవగా ప్రాంతంలో మాత్రం అరకొరగా వానలు వచ్చాయి. తుఫాను ప్రభావం ఇంకా రెండు రోజులు ఉండే పరిస్థితి ఉండటంతో పులివెందుల ప్రాంతంలో కూడా పదును వర్షాలు వస్తాయని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. ఏది ఏమైనా కరువుతీరా వానలు కురవడం, శ్రావణమాసం కరుణించడంతో రైతాంగం ఊపిరి పీల్చుకుందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి: సీపిఐ

విశాలాంధ్ర-బద్వేల్ : సి.పి.ఐ. దేశవ్యాప్త ఆందోళన భాగంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పి.బాలు మాట్లాడుతూ. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలి రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయి. బియ్యం, పప్పులు, చింతపండు వంటి నిత్యావసర వస్తువులతో పాటు కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఏం కొనేట్టు లేదు. ఏం తినేట్టు లేదు. దీనికితోడు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచిందన్నారు.. పేదల ఆదాయం పెరగకుండా ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారుతోందన్నారు. జన జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్న అధిక ధరలను అరికట్టి, పెరిగిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు రమణయ్య. రవీంద్ర. రవణ. ఏరియా కార్యవర్గ సభ్యురాలు విజయమ్మ. మహిళా సంఘం నాయకులు సలోని. కుమారి.ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఇ.నాగేష్. కార్యకర్తలు రవి. నరసయ్య. నవీన్.మల్లేష్. మోహన్ రెడ్డి. రామ సుబ్బారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులను తక్షణం చేపట్టాలి: సీపిఐ

విశాలాంధ్ర - బద్వేలు : రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా బద్వేల్ రూరల్ గ్రామీణ ప్రాంతాలలో సరైనటువంటి రోడ్లు, డ్రైనేజీ, నీళ్లు లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే యుద్ధ ప్రాతిపదికన అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టి ఎలాంటి అంటురోగాలు రాకుండా చెత్త తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడాలని ఇప్పటికే అనేక గ్రామాలలో డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం తో ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారని దీని ఆశయ చేసుకున్న ప్రైవేట్ ఆస్పత్రులు ఇష్టారాజ్యంగా ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఈ వర్షాభావ పరిస్థితు ల్లో వైద్య అధికారులు అందుబాటులో ఉండి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ మండల సమితి సమావేశంలో బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ ,నాయకులు ఆనంద రావు, ఓబయ్య, శేఖర్, గోపయ్య రమేష్ కర్న, మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కలిసిన బి.మఠం నేతలు

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని బ్రహ్మంగారిమఠం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డితో కలిసి జడ్పిటిసి సభ్యులు, ముత్యాల రామ గోవిందరెడ్డి మండల పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ) చిలేకాంపల్లె వీరనారాయణరెడ్డి, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పార్టీ అధినేతతో పులివెందుల్లో నివాసంలో బ్రహ్మంగారిమఠం నేతలు ఆయనను కలిసి పూలమాలలు శాలువా లతో సత్కరించారు. అనంతరం పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డితో మఠం నాయకులు చర్చించారు. జిల్లా పరిషత్ అధ్యక్షునిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లాలో పీఠాన్ని దక్కించుకోవాలని నేతలతో కూడా మాట్లాడడం జరిగిందని బ్రహ్మంగారి మఠం మండలానికి జిల్లా పరిషత్ చైర్మన్ ఇవ్వడం జరుగుతుందని ప్రతి నాయకుడు పీఠంపై కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యేలకు ఆదేశం ఇచ్చిన అదేవిధంగా జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు అండగా ఉంటామని ఎవరు అధైర్యపడవద్దని ప్రతి కార్యకర్తకు అండగా వైఎస్సార్ పార్టీ ఉంటుందన్నారు. జిల్లా పరిషత్ పీఠంను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని బ్రహ్మంగారి మఠానికి పీఠం వస్తుందని ఆయన హామీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, ముత్యాల శ్రీనివాసులు రెడ్డి, చౌదరివారిపల్లె సర్పంచ్ పెద్దిరెడ్డి చిన్న ఓబుల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాల అనుమతులు: సీఐ

విశాలాంధ్ర – కమలాపురం : స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆది వారం కమలాపురం వలయ అధికారి సిఐ ఎస్.కె రోషన్ విలేకరు ల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు ఆదేశాలు మేరకు సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాల అనుమతులు. తప్పనిసరి తీసుకో వాలని తెలిపారు గణేష్ కమిటీ సభ్యులు గతంలో అనుమతుల కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కానీ నూతనంగా చర వాణి లోని వాట్సాప్ లో హాయ్ అని సందేశాన్ని కింద తెలపబడిన నెంబర్ పంపగలరని ఆయన తెలిపారు. గణేష్ ఉత్సవాల ఏర్పాట్లకు అనుమతులు పొందే విధానం. ఆయన తెలిపారు.అనుమతులు సులభతరం చేసిన రాష్ట్ర ప్రభుత్వం. తెలియజేశారు. పోర్టల్ ను గణేష్ ఉత్సవ నిర్వాహకులు సద్విని యోగం చేసుకోవాలి అన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు చరవాణి నెంబర్ 7995095800 కు వాట్సాప్లో హాయ్ అని సందేశాన్ని పంపితే ఎన్.ఓ.సి కోసం అనుసరించవలసిన ప్రక్రియ మొత్తం మీ వాట్సాప్ కు వస్తుందని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ప్రతాప్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

షేక్ హాజీ హసన్‌కు హజ్ కమిటీ చైర్మన్ పదవిని ఇవ్వాలి

విశాలాంధ్ర – బద్వేలు: టిడిపి కేంద్ర పార్టీ కార్యాలయ ఆహ్వాన కమిటీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ హాజీ హసన్ కు హజ్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చి ఆయన పార్టీకి చేసిన సేవలకు గుర్తింపు దక్కేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు నిర్ణయం తీసుకోవాలని తెలుగు యువత కడప పార్లమెంటు ఉపాధ్యక్షులు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ జహంగీర్ బాష కోరారు. ఆదివారం సిద్దవటం రోడ్ లోని మసీదు రూములలో ఉన్న ఆయన కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ షేక్ హాజీ హసన్ మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం లో ఆహ్వాన కమిటీ చైర్మన్గా పని చేస్తూ రెండు తెలుగు రాష్ట్రాలు 26 జిల్లాల నుంచి పార్టీ కార్యాలయానికి వచ్చే టిడిపి నాయకులు కార్య కర్తలతో మమేకమై అవసరమయ్యే అన్ని పనుల ను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి అందరికీ తలలో నాలుకలా మెలుగుతూ పార్టీకి విశేష సేవలు అందించాడన్నారు. అటువంటి వ్యక్తికి హజ్ కమిటీ చైర్మన్ పదవిని ఇవ్వడం ద్వారా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మరింత బలం చేకూరినట్లు అవుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలోబి కోడూరు మండల సిరిగిరి పల్లె మహబూబ్ బాషా. షేక్ సత్తార్ పాల్గొన్నారు.

అవిశ్రాంత పోరాట యోధుడు సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర –రాజంపేట: రాజకీయ చదరం గంలో అవిశ్రాంత పోరాటయోధుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని సుగవాసి బాల సుబ్రమణ్యం అన్నారు. ఆదివారం రాజంపేట టిడిపి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా మొదటి సారి ప్రమాణ స్వీకారం చేసి 29 సంవత్స రాలు దాటి 30వ సంవత్సరాలలోకి అడుగుపడిన సందర్భంగా సుగవాసి బాల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యం లో రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. సుగవాసి బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఈ దేశంలోని అత్యంత గొప్ప నాయకుడని ఆయన అమలు చేసిన సంస్కరణలు ఈ దేశంలో ఎవరు చేయలేదని కొనియాడారు. ఐటీ రంగంలో విప్ల వాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన ఘనత ఒక చంద్రబాబు నాయుడికి దక్కుతుందన్నారు. అమ రావతిని రాష్ట్ర రాజధానిగా తీర్చి దిద్దేందుకు ఎంత గానో కృషి చేస్తున్నారు అని చెప్పారు. ఈ కార్యక్ర మంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు లక్ష్మీనారా యణ, రాజంపేట నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

దేశ రాజకీయాలలో చంద్రబాబుది చెరగని ముద్ర– మేడా విజయ్: దేశ రాజకీయాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుది చెరగని ముద్ర అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం కడప బైపాస్ రోడ్డులో ఉన్నటువంటి టిడిపి కార్యాల యంలో తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి 29 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలను నిర్వహించారు. ముందుగా మేడా విజయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. గత ప్రభుత్వాలు ఏకపక్షంగా వ్యవహరించి కొన్ని కులాలకు మతాలకు మాత్రమే అండగా నిలిచాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో అన్ని కులాల కు,మతాలకు సముచిత స్థానం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భువన బోయిన లక్ష్మీ నరసయ్య, టంగుటూరు ఎంపీటీసీ భువనబోయిన పెంచలయ్య, ఆడపూరు సర్పంచ్ భాస్కర్ రెడ్డి, తెదేపా పార్టీ మహిళా పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు దాసరి రాజు వాణి, లేబక సర్పంచ్ నరసయ్య, టంగుటూరు మహిళ అధ్యక్షురాలు షర్మిల, పాటూరు తోట శ్రీనివాసులు, రాజంపేట పట్టణ అధ్యక్షులు రాము యాదవ్, చీనేపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి రూ.10వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర– యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని రాణి వనం ప్రాంతానికి చెందిన షేక్ ఫాతిమ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో ఆదివారం మానవత స్వచ్ఛంద సంస్థ ఎర్రగుంట్ల యూనిట్ ఆధ్వర్యంలో రూ. 10వేలు ఆర్థిక సాయం అందించారు. ఫాతిమా వైద్య చికిత్సల నిమిత్తం తమ వంతుగా యూనిట్ పక్షాన రూ. 5 వేలు, ప్రతినిధులు కె.గంగా ధర్‌రెడ్డి రూ. 2వేలు, మేడా రమేష్ బాబు రూ. 2వేలు, మరో వ్యక్తి రూ. వెయ్యి వంతున మొత్తం రూ. 10వేలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో యూ నిట్ చైర్మన్ రఘురామిరెడ్డితో పాటు గంగాధర్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, సుబ్బరాయుడు, కౌన్సిలర్ ఆలీ, మహ్మద్ రఫీ పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర–ఒంటిమిట్ట : మాజీ ముఖ్య మంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని పులివెందుల వైసీపీ కార్యాల యంలో ఆదివారం ఒంటిమిట్ట వైసీపీ నేతలు వైఎస్ జగన్‌ను కలిశారు. రాజంపేట ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో వారు కలిశారు. జగన్‌ను కలిసిన వారిలో ఒంటిమిట్ట వైసీపీ నాయకులు ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వెంకటకృష్ణారెడ్డిలు మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వైఎస్ జగన్ మండలంలో వైసీపీ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర–గాలివీడు: లైయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి,శ్రీ వేంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య మెగా శిభిరానికి విశేష స్పందన లభించినట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి వ్యవస్థాపక అధ్యక్షుడు జిఎంటీ కోఆర్డినేటర్ పి.ఎస్ హరినాథ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠ శాలలో ఏర్పాటు చేసిన వైద్య శిభిరంలో బీపీ, షుగర్,కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు, లయన్స్ ఉపాధ్య క్షుడు రామంజనేయ రెడ్డి, బండి వెంకట సాయి పరశురాం, సూర్య ఈవెంట్స్ సూర్య భాను ప్రకాష్,వినోద్,తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్‌ను ఒప్పుకునే పరిస్థితే లేదు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సెప్టెంబర్ 1న సిపిఎస్ అమలులోకి రావడం వల్ల సి పి ఎస్ ను వ్యతిరేకిస్తూ కడప కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్య క్షులు ఎస్ రామాంజ నేయులు మాట్లాడుతూ గత 20 సంవ త్సరాలుగా సిపిఎస్ కు వ్యతిరేకంగా ఉద్యోగ ,ఉపాధ్యాయులు పోరాటం చేస్తూ ఉన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల జీతం నుంచి కోత విధించకుండా ఉండేటువంటి పెన్షన్ మాత్రమే ఉపాధ్యాయుల కోరుకుంటు న్నారు. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం సిపిఎస్ ను రద్దు చేసి జిపిఎస్, యుపిఎస్ అని పేర్లు మార్చుతూ ఉద్యోగుల జీతం నుంచి కోత విధిస్తూ ఉండే పెన్షన్ విధానాలను రూపొందిసు న్నారు. దీనిని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఉద్యోగుల జీతం నుంచి కోత విధించకుండా ఉండే పాత పెన్షన్ విధానాన్ని మాత్రమే ఉపాధ్యాయులకు అమలు చేయాలని ఆయన అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యుపిఎస్ విధానం (యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్)లో ఉద్యోగుల జీతం నుంచి 10 శాతం కోత విధిస్తూ, కేంద్ర ప్రభుత్వం నుంచి 18.5% జమ చేస్తామని ప్రకటించారు. 25 సంవత్సరాలు సర్వీస్ పూర్తయిన వారి చివరి 12 నెలల మూల వేతనాన్ని సరాసరి చేసి 50 శాతం పెన్షన్ రూపంలో ఇస్తామని ప్రకటించారు. కనీస పెన్షన్ పది వేలు గా ప్రకటించారు. గ్రాట్యూటీ, ఫ్యామిలీ పెన్షన్ విధానాలను ప్రకటించారు. వీటిలో కొన్ని ఆమోదయోగ్యమైనప్పటికీ ప్రధాన అంశ మైన ఉద్యోగుల జీతం నుండి కాంట్రిబ్యూషన్ లేనటువంటి పెన్షన్ విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్, యుపిఎస్ విధానాలలో ఏదో ఒకటి ఎంచుకోవాలని ఉద్యోగులు ను కోరడం అనేది సమంజసం కాదన్నారు. ఓ పి ఎస్ విధా నాన్ని మాత్రమే అమలు చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర, జిల్లా గౌరవ సలహాదారులు కిప్తపర్ జాన్ ,జిల్లా ట్రెజరర్ కల్లె శ్రీనివాసులు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజగోపాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి జిల్లా కార్యదర్శులు బి చంద్రశేఖర్ ,బాలకృష్ణ, సాగర్ ,రవి శంకర్ , సలాం, శ్రీరామ్ బ్రహ్మంగారి మఠం మండల ప్రధాన కార్యదర్శినాగఆంజనేయులు, కాజీపేట మండల అధ్యక్షులు శివశంకర్ , పెండ్లిమర్రి మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఖాదర్ వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, మణికుమార్ ,ప్రసాద్, శంకర్, నాయక్,నాగ రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓపిక పట్టండి... రాబోవు కాలం మనదే : మాజీ సీఎం

విశాలాంధ్ర-పులివెందుల: కొంతకాలం ఓపిక పడితే చాలు.. మళ్లీ కాలం మనదే వస్తుంది అని మాజీ సీఎం జగన్ స్పష్టంచేశారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా స్థానిక బాకరాపురం క్యాంపు కార్యాలయంలో రెండోరోజు ఆదివారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రజల వినతులను స్వీకరించారు. వైసీపీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, ప్రజలతో మమేకమయ్యారు. అందరినీ పేరు పేరునా పలుకరించి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో అంతా మేలుచేయడం పట్ల ప్రజల్లో విశ్వాసం ఉందన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి మంచి చేశామన్నారు. కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవాల్సిన సమయం ఇదే అన్నారు. ఏ ఒక్కరూ కూడా అధైర్య పడొద్దని, భవిష్యత్ మనదే అన్నారు. 2019 ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చామన్నారు. అక్కచెల్లె మ్మలు, రైతులు, వ్యాపారులు, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు, కార్మికులు ఇలా ప్రతి ఒక్కరికీ మంచిచేయడం జరిగిందన్నారు. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే మనకు అన్నీ మంచిరోజులే వచ్చే అవకాశం ఉందన్నారు. జగన్ వస్తే అంతా మంచి జరుగుతుందన్న విశ్వాసం ప్రజలల్లో ఉందన్నారు. కష్టాలను ధైర్యంగా ఎదుర్కొందామని ఆయన ధైర్యం చెప్పారు.

4న నేత్రదాన కుటుంబ సభ్యులకు జ్ఞాపికల అందజేత

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఎంపీడీవో సభాభవనం లో ఈ నెల 4వ తేదీ బుధవారం నేత్రదాన కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేయ నున్నట్లు స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 39 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ అలాగే స్నేహిత అమృత హస్తం సేవా సమితి నేత్ర సేకరణ కేంద్రం ల సంయుక్త ఆధ్వర్యంలో రామతుల సమ్మ జ్ఞాపకార్థం రామతులసమ్మ నర్సింగ్ హోమ్, ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీంద్ర రెడ్డి సహకారం తో నేత్రదాత కుటుంబ సభ్యుల కు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇప్పటివరకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ద్వారా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు తప్పకుండ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విజయవంతంగా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-అట్లూరు: బద్వేల్ నియోజకవర్గం లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఒకరోజు ముందుగానే ఏర్పాటు చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిజాయతీ పాలనకు నిదర్శనం అని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు.సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన ఫోన్లో మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి సుపరిపాలన అభివృద్ధి ఒక్క చంద్రబాబునాయుడు కే సాధ్య మనీ ఈ విషయం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రు లకు,నాయకులకు తెలుసునని అన్నారు. ముఖ్యంగా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బాబుకు సాటిరారన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కూడా క్రమశిక్షణ లోకి వచ్చిందని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు చేపట్టుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి రాష్ట్ర ప్రజలు హర్షిస్తున్నారన్నారు. రైతులను నిరుద్యోగులను అన్ని రంగాల వారిని అభివృద్ధి బాటలో పయనించేందుకు చంద్రబాబు నాయుడు విజన్ చాలా గొప్పదన్నారు. ముఖ్యంగా మహిళలకు గ్యాస్ సిలిండర్లు ఉచిత బస్సు ప్రయాణం పై సమగ్ర విశ్లేషణ చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అన్నా క్యాంటీన్, ఇసుక ,పెన్షన్ తదితర అంశాలు పూర్తిస్థాయిలో అమలవుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా చేస్తారని ఆయన అన్నారు.

నగరంలో విచ్చలవిడిగా ఫ్లెక్సీలు

చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర పరిధిలోని కూడళ్లలో ఫ్లెక్సీ లు విచ్చలవిడిగా కట్టేస్తున్నారు. నిబంధనలు తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు కట్టడంతో కూడళ్లలో కట్టిన ఫ్లెక్సీల వల్ల ప్రజలకు ఇబ్బంది కరంగా మారింది. రాజకీయ నాయకుల పుట్టినరోజులు సందర్భంగా టిడిపి, వైసిపి, జనసేన పార్టీలకు చెందిన నాయకుల ఫ్లెక్సీలు ప్రజలకు ఇబ్బందికరంగా మారాయం టూ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఫ్లెక్సీ కట్టాలంటే కార్పొరేషన్ అధికారులు పర్మిషన్ తీసుకొని ఎన్ని రోజులు ఫ్లెక్సీ ఉండాలో కార్పొరేషన్ అధికారులను సంప్రదించి చలానా కట్టి చలానా ఫ్లెక్సీలో ఉండే విధంగా ప్రింట్ చేయించి కూడలలో పెట్టేవారు. ఫ్లెక్సీ పెట్టిన గడువు ముగియగానే కార్పొరేషన్ అధికారులు వెంటనే తొలగించేవారు. ఐతే ప్రస్తుతం అలా కాకుండా అలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేస్తున్నారు. అవి ఎన్నిరోజులు ఉంటాయో కూడా అర్థం కాకుండా ఉన్నాయ్. దీంతో ఫ్లెక్సీలో మున్సిపల్ అధికారులు తొలగించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయ్. రాజకీయ నాయకులకు తోడు స్వచ్ఛంద సంస్థలు చర్చిలకు సంబంధించిన మరియు వ్యక్తిగత ఫ్లెక్సీలు రోజురోజుకు విచ్చలవిడిగా వెలుస్తున్నాయని ఇవన్నీ మలుపుల వద్ద, కూడళ్లల్లో ప్రమాదలకు గురిం చేస్తున్నాయి. భారీ ప్రమాదాలు జరగక మునిపే అధికారులు స్పందిం చి అనుమతులు లేని, ప్రమా దలకు అవకాశం కల్పిస్తున్న ఫ్లెక్సీలను తొలగించాలంటూ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. విచ్చలవిడిగా వెల్సొస్తున్న ఫ్లెక్సీ ల వల్ల ప్రజలకు ఇబ్బందికరంతూపాటు నగరపాలక సంస్థ ఆదాయానికి గండి పడిందని తెలుస్తోంది.. గత ప్రభుత్వంలో తూచా తప్పకుండా నిబంధనలు అమలు చేసేవారని గత రెండు నెలలుగా నిబంధనలు తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు వెలుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. నగరంలో ప్రధాన కూడలతో పాటు చిన్న చిన్న కాలనీలలో కూడా ఫ్లెక్సీలు ఇబ్బందికరంగా మారాయి. నగరంలో వెలసిన ఫ్లెక్సీలపై నగరపాలక సంస్థ సిటీ ప్లానింగ్ ఆఫీసర్ను వివరణ కోరగా ప్రస్తుతం అనుమతులు తీసుకుంటున్నారని అనుమతులు లేకుండా ఎవరైనా కట్టిన యెడల వారి నుండి మళ్ళీ డబ్బులు వసూలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

వరుస దొంగతనాలతో మండల వాసుల బెంబేలు

విశాలాంధ్ర - సుండుపల్లె : వరుస దొంగతనాలతో మండల వాసులు బెంబేలెత్తు తున్నారు. మండల కేంద్రం లోని బస్టాండ్ కూడలి లో ఆర్ఎస్ జూలరీషాపు తాళాలు పగలగొట్టి శనివారం రాత్రి దొంగతనం జరిగినట్లు స్థానికులు సమాచారం తెలప డంతో సమాచారం తెలుసు కున్న ఎస్సై శ్రీనివాసులు సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలిం చారు. రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్,ఎస్సై ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్ఎస్ జూలరీ షాప్ యజమాని చెప్పిన వివరాల మేరకు 17 కిలోల వెండి,దాని విలువ సుమారు 11 లక్షల 90 వేలు ఉంటుందని ఆర్ఎస్ జూలరీ షాప్ యజమాని జగదీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వరుస దొంగతనాలు ఆగస్టు నెలలో గుర్తుతెలియని దుండగులు తాళాలు వేసి ఉన్న ఇళ్లల్లోకి చొరబడి దొరికినంత దోచుకుం టున్నారు,కొన్ని రోజుల క్రితం రాయవరం ప్రాంతంలో ఓ ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో వస్తువులను నగదును పట్టికెళ్ళిపోయా రు. అలాగే సుండుపల్లె కెనరా బ్యాంక్ దగ్గర రెండు ఇంట్లో చోరీకి పాల్పడ్డారు, ఇలా వరుస దొంగతనాలతో మండల వాసులు హడలిపోతున్నారు, ఇప్పటికైనా పోలీసులు,గట్టి చర్యలు తీసుకుని దొంగతనాలు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

వినాయక చవితి వేడుకలకు జోరుగా సన్నాహాలు

విశాలాంధ్ర-పులివెందుల: వినాయక చవితి పండుగ వస్తోందంటే ఒకటే సందడి. అటు పల్లెటూళ్లు ఇటు పట్టణాలలో కోలాహలంగా ఉంటుంది. ఈ నెల 7వ తేదీన వినాయక చవితి పండుగ రానుంది. పండుగ అంటే వినాయక ప్రతిమలు, నిమజ్జం గుర్తుకు వస్తుంది. వీటికి ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రాధాన్యతనిస్తారు. రంగుల వినాయక ప్రతిమ వల్ల పర్యావరణానికి విఘాగతం కలుగుతుందని మట్టి విగ్రహాలనే ఉపయోగించాలని పర్యావరణ శాస్త్రవేత్తలు, సామాజిక విశ్లేషకులు చెబుతున్నా ఇప్పటికిప్పుడు ఆచరణలో అది సాధ్యంకాలేదు. ఈ దపా కూడా రంగు విగ్రహాలనే వినియోగించనున్నారు. వ్యాపారు లు కూడా వాటిని సిద్ధంచేశారు. పండుగ రోజున ప్రత్యేక మండపాలు ఏర్పాటు చేస్తారు. అందులో మూడు లేదా ఐదు లేదా 9 రోజుల పాటు వినాయక ప్రతిమలను పూజిస్తారు. అనంతరం నిమజ్జనంతో వేడుకలు ముగుస్తాయి. నిమజ్జనం రోజున పిల్లలు, పెద్దలు, మహిళలు అందరూ కలిసి నృత్యా లు చేయడం, రంగులు చల్లుకోవడం విశేషంగా ఉంటుంది. డప్పువాయిద్యాలతో ఊరేగింపు కోలాహలంగా ఉంటుంది.

ప్రత్యేక నిబంధనలు: వినాయక విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలు జారీ చేసింది. ఈ దఫా అంతర్జాలం ద్వారా ఏర్పాటు చేసుకోవడానికి ప్రత్యేక పోర్టల్ విడుదల చేయనుంది. వినాయక చవితి. వెబ్ ద్వారా అనుమతులు పొందాల్సి ఉంది. వినాయక మండపాల పూర్తి వివరాలు తెలిజేస్తే కమిటి సందర్భంగా క్యూఆర్ ద్వారా కోడ్ చేస్తారు. కోడ్ను స్కాన్చేస్తారు. ఈ విషయాన్ని వెల్లడించేందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధంచేసింది.

నిమజ్జనానికి నీరు పుష్కలం: ఈ ఏడాది గణేష్ నిమజ్జనానికి నీరు పుష్కలంగా ఉంది. అప్పుడప్పుడు వర్షాలు రావడంతో చెరువుల్లో, కుంటల్లో నీరు ఉంది. ముఖ్యంగా పులివెందుల ప్రాంత భక్తులు ఎక్కువగా తొండూరు మండలం మొగమూరు వాగులో నిమజ్జనం చేస్తారు. మొగమూరు కూడా నీటితో కళకళలాడుతోంది. గత ఐదారేళ్లుగా మొగమూరులోనే ఎక్కువగా గణేష్ నిమజ్జన వేడుకలు జరుగుతున్నాయి. అయితే ఈ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ అధికారులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తారు.

అమ్మవారికి కిలో వెండి వితరణ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : అనంతరం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ అనంతపురం గంగమ్మ తల్లికి లక్కిరెడ్డిపల్లి మండలం అప్పుగుండయ్య గారి పల్లికి చెందిన రామచంద్ర అమ్మవారికి ఆదివారం కిలో వెండి వితరణ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి మారుతి ప్రసాద్ , ఆలయ సిబ్బంది కి వెండి హారతి పళ్లెం, కుంకుమ భరణి అందజేశారు .శ్రావణమాసం లాస్ట్ వారం కావడంతో భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి మారుతి ప్రసాద్ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలం రామచంద్ర ,చెల్లు నాగేంద్ర పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్ని దానాల్లో కన్నా ఆకలిగొన్న వారికి పట్టెడు అన్నదానం చేయడం మిన్న అని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ జోనల్ చైర్మన్ షేక్ మహమ్మద్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఆదివారం దాత కోప్పల భాగ్యమ్మ ఆర్థిక సహాయంతో మదనపల్లి, చిత్తూరు రోడ్డు మార్గాన వున్న గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ మాట్లాడుతూ దాతల సహకారంతో లయన్స్ సేవలు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. అనంతరం దాత కొప్పల భాగ్యమ్మ మాట్లాడుతూ తన భర్త వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా వుందన్నారు. రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవ కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు హరీష్ చంద్ర, బండపల్లి భాను ప్రకాష్,చవ్వాకుల మదన మోహన్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 02న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

250 మందికి ఉచిత వైద్య సేవలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని శ్రీరాముల పేట ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో ఆదివారం కడప హెలిస్టిక్, ప్రొద్దుటూరు లతా పాలీనర్సింగ్ హోమ్ సౌజన్యంతో మల్లు ఫౌండేషన్, మనఊరి కోసం టీమ్, జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరంలో 250 మందికి వైద్యసేవలం దించారు. ఈ శిబిరంలో డాక్టర్లు నజీర్ అహ్మద్, త్రిశూల్‌రెడ్డి, భావన, హరీష్‌రెడ్డి పాల్గొని రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా ఉచితంగా మందుల ను పంపిణీ చేశారు. తొలుత శిబిరాన్ని మున్సిపల్ కమీషనర్ రామకృష్ణ ప్రారంభించగా కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లు గోపాల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బాలసుబ్బ రాయుడు, మన ఊరికోసం టీమ్ సభ్యులు, జర్నలిస్టు యూని యన్ నాయకులు పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహణ పట్ల స్థానికులు నిర్వాహకులను అభినందించారు. అనంతరం వైద్యులను దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించారు.

అంగళ్లలో ఉద్రిక్తత

- ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి గోబ్యాక్ దిష్టిబొమ్మ దగ్ధం
- తంబళ్లపల్లి గడ్డపై ఎమ్మెల్యేను అడుగు పెట్టనివ్వం
- తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జి జయ చంద్రారెడ్డి

విశాలాంధ్ర - మదనపల్లి : ఆదివారం తంబళ్లపల్లి నియోజక వర్గం ఆరు మండలాల నుంచి గత వైసీపీ ప్రభుత్వంలో బాధితులుగా ఉన్న టిడిపి శ్రేణులు వారికి మద్దతుగా వచ్చిన నాయకులు కార్యకర్తలు మూకుమ్మడిగా అంగళ్లు మూడు రోడ్ల కూడలిలో ద్వారకనాథ్ రెడ్డి గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు దీంతో అంగళ్లు లోఉద్రిక్తత వాతావ రణం ఏర్పడింది ఈ కార్యక్రమానికి కార్యకర్తలు నాయకులు టిడిపి శ్రేణులకు మద్దతుగా తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లిజయ చంద్రారెడ్డి పాల్గొన్నారు. దీంతో నా యకులు కార్యకర్తలు మరింత ఉత్సాహంతో ఎమ్మెల్యే ద్వారక నాథ్ రెడ్డిని ఎంపీ మిథున్ రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లోన తంబళ్లపల్లి గడ్డపై కి రాకుండా అడ్డుకుంటామని అన్నారు . ఈ సందర్భం గా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. బ్రిటిష్ వారి పరిపాలన తలదన్నే విధంగా ప్రజలకు భయభ్రాంతులకు గురిచేసి తంబళ్ల పల్లి నియోజకవర్గం లో భయానకర వాతా వరణ సృష్టించిగత వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్ల నుంచే పెద్దిరెడ్డి ఫ్యామిలీ అధికార పెత్తనం చెలయిస్తూ ఇక్కడ ఉన్న వనరులను మొత్తం దోచేశారు. వీళ్ళతో పోలిస్తే ఆ బ్రిటిష్ వాళ్ళే నయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ కార్యకర్తలు నిరసన చేసి దుష్ట ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జనసేన తంబళ్లపల్లి ఇన్చా ర్జి పోతుల సాయినాథ్, మల్లికార్జున నాయుడు, గుత్తికొండ త్యాగరాజు., వై జి సురేంద్ర యాదవ్, రెడ్డప్పరెడ్డి, విశ్వనాథ రెడ్డి, ఎర్రగుడి సురేష్ కె.వి.రమణ, దాదం .లోకనాథ్ రెడ్డి మస్తాన్ రెడ్డి కట్టా సురేంద్ర నాయుడు గంజి మోహన్, రామ చంద్ర చలిమామిడి భవాని రెడ్డి ఆది ఓబులేష్ ప్రతాపరెడ్డి ఆయూర్ భాష అల్లావుద్దీన్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు మృతి

విశాలాంధ్ర - ఖాజీపేట : ఖాజీపేట మండల పరిధిలోని పాటిమీదపల్లి టోల్గేట్ సమీ పంలో దుంపలగట్టు వద్ద కడప- కర్నూల్ జాతీయ రహ దారిపై ఆదివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమా దంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు . వివరాల ప్రకారం ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసి ప్రొద్దుటూరు నుండి కడు కు వెళ్తున్న సమయంలో ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఇరువురు యువకులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన వారు సికె దిన్నె మండలం పాప సాహెబ్ పేట కు చెందిన వెంకటరమణ, దినేష్ రెడ్డి గా గుర్తించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

(మొదటి పేజీ తరువాయి) రాష్ట్రానికి, దేశానికి, మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలు కుతుందని ఈ పోటీలలో ఓడినవారు నిరుత్సా హం చెందకుండా రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. క్రీడలలో గెలుపు ఓటమి సమానమే అయినప్పటికీ స్నేహ పూరిత వాతావరణంలో క్రీడాకారులు ముందుకు వెళ్లాలన్నారు. విద్య మనకు ఎలా జ్ఞానాన్ని ఇచ్చి మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయిన ప్పుడు పరిపూర్ణతగల మనిషిగా అభివృద్ధి చెందుతార న్నారు. ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తూ విద్య, ఉద్యోగాలలో మొదటి ప్రధానిత ఇస్తుందన్నారు. రాయచోటి పట్టణంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న టార్గెట్ బాల్ క్రీడా పోటీలలో తమిళనాడు, పాండిచ్చేరి, తెలంగాణ, కర్ణాటక, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు హాజరై స్నేహపూరిత వాతావరణంలో ఈ క్రీడలు విజయవంతంగా జరపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం మంత్రి వర్యులను వ్యాయామ ఉపాధ్యాయులు ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఆరు రాష్ట్రాల వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్: రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం తమ క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అప్పటికప్పుడే ఫోన్ చేసి తెలియజేయడం జరిగింది. ఆదివారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయానికి చేరుకున్న మంత్రికి పార్టీ కార్య కర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యల హాజరై గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణంలోని చిత్తూరు రింగ్ రోడ్డు నందు నూతనంగా నిర్మించిన మూసా కాంప్లెక్స్ ను మంత్రి ప్రారంభించారు.

శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి: రాయచోటి మండలం, యండపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పివై నరసింహారెడ్డి అనారోగ్య కారణంగా ఆగస్టు 30వ తేదీన మృతి చెందడం జరిగింది. దీంతో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మంటపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదివారం ఉదయం యండపల్లి గ్రామానికి చేరుకొని నరసింహారెడ్డి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట టిడిపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

..మద్యపానం నిషేదం

(మొదటి పేజీ తరువాయి) కేసులు నమోదు చేసారు. బహిరంగ మద్యపానం జరిగే 100 ప్రదేశాల ను గుర్తించి మునిసిపల్, పంచాయతీ అధికారుల సమ న్వయంతో వాటిని పరిశుభ్రంగా చేసారు. 30 పాఠశా లల ఆవరణలో పిచ్చి మొక్కలను, పొదలను తొలగించి విద్యార్థులకు ఆహ్లాదకరంగా ఉండేలా పరిసరాలను తీర్చిదిద్దారు. గంజాయి విక్రయాలపై దాడులు: జిల్లాలో గంజాయి విక్రయాలపై దాడులు నిర్వహించి 25.01 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. 12 కేసులు నమోదు చేసి 34 మందిని అరెస్టు చేశారు. గ్యాంబ్లింగ్: గ్యాంబ్లింగ్ పై ముమ్మర దాడులు నిర్వహించి 61 కేసుల్లో 354 మంది జూదరులను అరెస్టు చేసి రూ. 9,03,890 నగదు స్వాధీనం చేసుకున్నారు. కోడి పందాలు ఆడుతున్న 12 మందిని అరెస్టు చేసి రూ. 24,300 నగదు స్వాధీనం చేసుకుని ఒక కేసు నమోదు చేశారు. ఆగస్టు నెలలో జిల్లా వ్యాప్తంగా 33 కేసుల్లో 130 మందిని బైండ్ ఓవర్ చేసారు. జిల్లాలో 585 మంది రౌడీ షీటర్లకు పోలీస్ అధికారులు సత్ప్రవర్తనతో జీవించాలని హెచ్చరిస్తూ కౌన్సిలింగ్ నిర్వహిం చారు. అసాంఘిక కార్యక్రమాల నిర్మూలనకు పోలీస్ శాఖకు ప్రజలు తమ వంతు సామాజిక బాధ్యతగా సహకరించాలని, మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఇతర నేరాలకు సంబం ధించిన సమాచారాన్ని డయల్ 100 కు తెలియచేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు.

భాగస్వామ్య పెన్షన్ పథకాలను అంగీకరించం: ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సెప్టెంబరు-1 ఉద్యోగ, ఉపాధ్యాయులకు అది ఒక చీకటి రోజు ఎందుకంటే సామాజిక, ఆర్థిక భద్రత లేని భాగస్వామ్య పెన్షన్ విధానాన్ని ఉద్యోగుల మెడకు చుట్టిన రోజు అని ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. కలెక్టరేట్ ఎదుట సిపిఎస్ రద్దు చేయాలని జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ బాష ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లూరు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో ఈ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిమతానికి విరుద్ధంగా కేంద్ర ప్రభు త్వం అమలు చేయబోతున్న మరొక కొత్త భాగస్వామ్య పెన్షన్ విధానాన్ని ముక్త కంఠంతో ఖండిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తీసుకొచ్చిన సిపిఎస్, జిపిఎస్ లాంటి భాగస్వామ్య పెన్షన్ విధానాలను మాకొద్దు అని ఎన్ డి ఏ కూటమికి ఉపాధ్యాయ, ఉద్యోగస్తులు బహిరంగ మద్దతుతో గెలిపించారని పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ అనే కొత్త భాగస్వామ్య పెన్షన్ విధానాన్ని అమలు చేయ బోతున్నట్లు ప్రకటించారని చెప్పారు. ఈ విధానం గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పెన్షన్ల కంటే మెరుగైనది కాదని ఇవన్నీ ఒకటేనని ఓ పి ఎస్ మాత్రమే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆమోద యోగ్యం అయింది తప్ప మరి ఏ ఇతరములు కాదని తెలిపారు. అంతే కాకుండా నూతన కూటమిలో భాగస్వామ్యమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ విధానాలను అనుసరించకుండా అమలు చేయకుండా ఈ రాష్ట్రంలోనే ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన ఓ పి ఎస్ ను అమలు చేయాలని కోరారు. కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శు సంగమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు సురేష్ బాబు, సుబ్రమణ్యం రాజు, బాల గంగిరెడ్డి, రమణారెడ్డి, రామమోహన్, సుధాకర్ రెడ్డి, దాదా పీర్, సిపిఎస్ రాష్ట్ర కన్వనర్ యు.సుబ్రమణ్యం, రవిశంకర్ రెడ్డి, బాలరాజు, యన్.వి సుబ్బయ్య, ఎస్ టి యు కడప జిల్లా,మండలాల నాయకులు పాల్గొన్నారు.

ఎర్రచందనం పార్కులోనికి రహదారి కోసం పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని ఎర్రచందనం పార్కులోనికి రహదారి కోసం తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు ఆదివారం స్థానిక నాయకులతో, ఫారెస్ట్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్చించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ 716 నెంబర్ గల కడప రేణిగుంట జాతీయ రహదారి నుండి ఎర్రచందనం తోటలోకి ప్రధాన రహదారి ఉంటే ఎర్రచందనం పార్కుకు పర్యాటకులు వస్తారు, ఫారెస్ట్ కు ఆదాయం కూడా పెరుగుతుందని సూచించారు. వచ్చే ఆదాయంతో పార్కును అభివృద్ధి చేయవచ్చన్నారు. రాష్ట ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకుపోయాన న్నారు. సానుకూలంగా స్పందించారన్నారు. మీరు కూడ ఎర్రచందన పార్కు అభివృద్ధికి, వరదల సమయంలో ఎర్రచందన తోట గుంజన వలన కోతకు గురవుతున్న విషయా న్ని సంబంధిత ఫారెస్ట్ ఉన్నతాదికారులకు ప్రపోజల్ పంపమని ఫారెస్ట్ రైంజర్ శ్యాం సుందర్ కు సూచించారు. అందరం కలసి ఎర్రచందనం పార్కు అభివృద్ధికి కృషి చేద్దా మని సూచించారు. బత్యాల వెంట పోతురాజు అమరేంద్ర, బల్లేపల్లి భాస్కర రావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్యాంసుందర్, పోతురాజు సుమన్, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొని ఎర్రచందన తోట, పార్కు అభివృద్ధిపై, రహదారి పై సుదీర్ఘంగా చర్చించారు.

వాహనం ఢీకొని యువకుడు మృతి

విశాలాంధ్ర- వేముల : మండలంలోని కడప పులివెందుల ప్రధాన రహదారిలోని భూమయ్యగారిపల్లి క్రాస్ వద్ద శనివారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని షేక్ రఫీ(33)మృతి చెందినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు శనివారం రాత్రి వేల్పుల గ్రామం నుంచి భూమయ్యగారిపల్లి క్రాస్ వరకు నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని షేక్ రఫీ మృతి చెందినట్లు మృతుడు అన్న బాబావల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

4,5,6 తేదీల్లో శ్రీ రామాలయ మహారాజగోపురం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-గాలివీడు: ఈనెల 4,5,6 తేదీల్లో పట్టణంలోని గేటు వద్ద ఉన్న శ్రీ కోదండ రామాలయంలో నూతనంగా నిర్మించిన మహారాజగోపురం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రవాణా,యువజన,క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరుకనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ ప్రధాన అర్చకులు నాగఫణి కిషోర్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా మహారాజగోపుర ప్రారంభోత్సవం ఘట్టం నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గణపతి పూజ, గోపూజ, గాలి గోపురానికి పంచ, కలశ స్థాపన, కుంభాభిషేకం,శ్రీ సీతారామ శాంతి కళ్యాణ మహోత్సవం, యాగశాల ప్రవేశం, ఇత్యాది కార్యక్రమాలు నిర్వహణ, భక్తాదులకు అన్నసంతర్పణ నిర్వహించనున్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సిందే

ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలి..ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాం సుందర్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో ప్రస్తుతం మూడు లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సిపిఎస్ విధానంలో ఉన్నారని వారందరికి పాత పెన్షన్ విధానాన్ని వర్తింప జేయాలని, సిపిఎస్ విధానంపై ప్రభుత్వం తన వైఖరి స్పష్టం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యాం సుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలలో భాగంగా ఆదివారం ప్రొద్దుటూరు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాం సుందర్ రెడ్డి మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు సిపిఎస్ విధానం అమలులోకి తీసుకువచ్చారన్నారు. సిపిఎస్ విధానం అమలులోకి వచ్చి 20సంవత్సరాలు పూర్తయిందన్నారు. సిపియస్ వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు పదవీ విరమణ అనంతరం కనీస భద్రత లేకుండా పోయిందన్నారు. పాత పెన్షన్ విధానం మినహా మరే ప్రత్యామ్నాయ పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఏపిటిఎఫ్ పోరాటాన్ని ఉధృతం చేస్తుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణారెడ్డి, ప్రొద్దుటూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బయ్య, సయ్యద్ బాషా, రాజుపాలెం మండల అధ్యక్ష, కార్యదర్శులు నరసింహ కుమార్, గోవర్ధన్ రెడ్డి, చాపాడు మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున, ఖాజాపీరా, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఈశ్వర్ రెడ్డి, బాబుల్ రెడ్డి, మైనార్టీ కన్వీనర్ అప్సర్ పాషా, జిల్లా కౌన్సిలర్లు విష్ణువర్ధన్, సురేష్, రామ సుధాకర్ రెడ్డి, పుల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌ను నివారించాలి..జీవో నెంబర్ 77ను రద్దుచేయాలి-ఏబీవీపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ర్యాగింగ్‌ను నివారించి, జీఓ నెంబర్ 77ను రద్దు చేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున తెలిపారు. ఆదివారం నాడు ఏబీవీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యువగళం పాదయాత్ర చేస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు జీవో నెంబర్ 77ను రద్దు చేసి ప్రైవేట్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పి ఇప్పటికి రద్దు చేయకపోవడం దారుణం అన్నారు. వెంటనే జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కలికిరి జేఎన్‌టీయూలో ర్యాగింగ్ భూతానికి ఓ విద్యార్థి మృతి చెందడం చాలా బాధాకరం అని, హాస్టల్‌లో ర్యాగింగ్ జరుగుతుంటే జేఎన్‌టీయూ అధికారులు ఉన్నారో లేరో తెలియని పరిస్థితి ఉందని అన్నారు. వెంటనే ఆ విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల హిడెన్ కెమెరా ఉదంతాన్ని వెంటనే ప్రభుత్వం విచారణ చేపట్టాలని నిందితులను శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ప్రొద్దుటూరు భాగ్ కన్వీనర్ శరణ్ కుమార్, నగర కార్యదర్శి శివ నారాయణ, సాయి అభినయ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

చిన్న పిల్లల ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: స్థానిక గాంధీ రోడ్డులోని పోసినా కాంపౌండ్ ప్రాంగణంలో డాక్టర్ లోకేష్ కుమార్, శృతిల ఆహ్వానం మేరకు వారాహి సూపర్ స్పెషాలిటీ చిన్నపిల్లల ఆసుపత్రిని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. పుట్టిన పిల్లలకు వచ్చే అన్ని రకాల వ్యాధులకు 24గంటలు చికిత్స అందజేస్తామని డాక్టర్ లోకేష్ కుమార్ తెలిపారు.

ఉర్దూ మీడియం ఉపాధ్యాయులనే కేటాయించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రస్తుతం జరుగుతున్న పని సర్దుబాటు లో ఉర్దూ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఉర్దూ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో తెలుగు మీడియం స్కూల్ అసిస్టెంట్లు, ఎస్టిటిలను భర్తీ చేయడం నిలిపివేయాలనీ రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సైపుల్ల, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దస్తగీర్ రాష్ట్ర చట్టం, న్యాయ శాఖ మంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్‌కు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ వర్క్ అడ్జస్ట్మెంట్‌లో భాగంగా ఏ మీడియంలోని టీచర్లను అదే మీడియంలో సర్దుబాటు చేయాలనీ మంత్రిని కోరామన్నారు. తెలుగు మీడియం స్కూల్ అసిస్టెంట్లను ఎస్టీటీలను సర్దుబాటు చేయడం జరిగిందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఉర్దూ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయులను మాత్రమే సర్దుబాటు చేయాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి నుంచి జారీ చేయాలనీ ఇప్పటికే కొన్ని మండలాల్లో తెలుగు మీడియం అభ్యర్థులతో భర్తీ చేసిన వారిని వెంటనే వెనక్కి పంపించాలనీ వారు కోరారు. సర్ప్లస్ లో ఉన్న ఉర్దూ మీడియం ఎస్టిటి లేక స్కూల్ అసిస్టెంట్ లను ఉర్దూ మీడియం పాఠశాలలోనే సర్దుబాటు చేయాలని, మండల పరిధిలో ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఖాళీలు లేనిపక్షంలో వారిని వారి పాత స్కూల్లోనే కొనసాగించాలనీ కోరారు. ఉర్దూ ఉపాధ్యాయులు లేనిపక్షంలో అర్హులైన విద్యావాలంటీర్లను నియ మించాలని మంత్రిని కోరామన్నారు. ఉర్దూ పాఠశాలలకు , ఉపా ధ్యాయులకు తప్పకుండా న్యాయం చేస్తామని మంత్రి ఎన్ఎండి ఫారూక్ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రూట రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ జాని బాషా, నంద్యాల నగర అధ్యక్షుడు హనీఫ్ పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు..మెగా బ్లడ్ డొనేషన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జనసేన పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం కడప నగరంలో జనసేన నాయకులు తుంగ రమణయ్య ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందిరానగర్లో చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కడప నియోజకవర్గ 50 వార్డుల్లో మెగా కేక్ కటింగ్ నిర్వహించనున్నారు. సందర్భంగా జిల్లా జనసేన నాయకులు తుంగ రమణయ్య మాట్లాడుతూ సినీ రంగంలో ఈ దేశంలోనే ఎక్కువ అభిమానులు ఉన్న హీరోని అలాగే రాజకీయాల్లో కూడా రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వామిగా ఉన్న పవన్ కళ్యాణ్ భవిష్యత్తులో మరిన్ని పదవుల అలంకరించాలని కోరారు. భవిష్యత్తులో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కడప అసెంబ్లీలో 50 డివిజన్లో పార్టీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. జన సైనికులకు పవన్ కళ్యాణ్ ఒక వరం, ఆయన స్ఫూర్తితో రాజకీయాల్లో ముందుకు నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

తప్పుడు వివరాలు పేర్కొన్న సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఇంటి డాక్యుమెంటులో తప్పుడు వివరాలు పేర్కొన్న గత సబ్ రిజిస్ట్రార్ విద్యాసాగర్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని చింతకుంట సునీత బంధువు జయరామ్ పేర్కొన్నారు. ఆదివారం నాడు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజుపాళెం మండలం తొండలదిన్నె గ్రామంలో డోర్ నెంబర్ 1/17లో నివాసం ఉంటున్న సింహం సునీత ఎస్సీ కులానికి చెందిన వారిని 2007-2008లో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్దిదారుల ఐడీ నెంబర్-111570412పీ252110 ఇంటి స్థలంలో సహ 109-1ప 53 కాగా సింహం సునీత కరెంట్ బిల్లు, అన్ని ఆధారాలు ఉన్నప్పటికి డాక్యుమెంట్‌లో తప్పుడు వివరాలు పొందుపరిచారన్నారు. దీని మూలంగా సింహం సునీతకు ఇంటి స్థలం దక్కూ పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. సింహం సునీతకు న్యాయం జరగాలని ముఖ్యమంత్రికి లేఖ పంపుతున్నట్లు తెలిపారు.

ఘనంగా నవగ్రహ రుద్రహోమాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మాస శివరాత్రి మహా పర్వదినం కావున ఉదయం నుండి స్వామికి రుద్ర అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, గోపూజ, గణపతి నవగ్రహ రుగ్ర హోమములు తదనంతరం సాయంత్రం స్వామి వారికి అమ్మవార్లకు అర్జిత కళ్యాణ కార్యక్రమాలు చాలా ఘనంగా పూర్తి అయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ అండ్ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజి, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి ఆధ్వర్యంలో అర్చకులు, వేద పాఠశాల గురువు వారి శిష్య బృందంతో ఘనంగా పూర్తి అయ్యాయి.

బాలకృష్ణకు స్వర్ణోత్సవాలు..కేక్ కట్ చేసి సంబరాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగు సినీ పరిశ్రమలోకి నందమూరి బాలకృష్ణ ప్రవేశించి 50 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక హేమ పిక్చర్ ప్యాలెస్‌లో నందమూరి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో సన్నపురెడ్డి సంజవరెడ్డి, కొండారెడ్డి, బియం బాష, పెద్దసేన్, చిన్నసేన్, నాగభూషణ్‌రెడ్డి, సురేష్, అభిమానులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి. నల్లంశెట్టి నాగార్జున

విశాలాంధ్ర-జమ్మలమడుగు : జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా జమ్మలమడుగు నియోజకవర్గంలో రక్తదాన కార్యక్రమం జరుగుతున్నందున ప్రతి ఒక్క మెగా ఫ్యామిలీ అభిమానులు, జన సేన సైనికులు,కూటమి కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ కో-ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున పేర్కొన్నారు. నేడు పట్టణంలోని పొద్దుటూరు రోడ్డులోని డీఎస్పీ కార్యాలయం ఎదురుగా రక్తదాన శిబిరం ఉదయం 9 గంటల నుండి ప్రారంభ మవుతుందన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి : ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఘటనకు సంబంధించి ముదివేడు పోలీ సులు తెలిపిన వివరాల మేరకు.. కురబల కోట మండలం, అంగళ్లు గ్రామం, పత్తివారిపల్లెకు చెందిన పత్తి వేణుగోపాల్ (45) స్థానిక టమాట మండిలో కూలి పనిచేస్తాడు. ఈ క్రమంలో ఇంట్లో భార్య ముగ్గురు పిల్లలను పోషించడం కష్టంగా మారి, తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. ఇబ్బందులు తాళలేక జీవితంపై విరక్తితో బిట్స్ కళాశాల సమీపంలో ఉన్న తన వ్యవ సాయ పొలం వద్దకు వెళ్లి అక్కడున్న పురుగుమందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబీకులు గమనించి బాధ తున్ని చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలిం చారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నాడు. ఘటనపై ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం ధ్వంసంపై చర్యలకు ఎమ్మెల్యే ఆదేశాలు



విశాలాంధ్ర-పీలేరు :పీలేరు పట్టణ శివార్లలోని ఏపీఐఐసీ లే అవుట్‌లో ఉన్న -మాజీ ముఖ్య మంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ధ్వంసం పై పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తు ఇలాంటి దుశ్చర్య ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని వారిని వెంటనే అరెస్ట్ చేయాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పోలీస్ శాఖ ను ఆదేశించారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారు ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులను నియోజవర్గ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశిం చారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు నల్లారి కుటుంబం 1962నుండి రాజకీయాల్లో పోటీచేస్తూ 15సార్లు పోటీచేసి9సార్లు గెలుపొందామని ఇలాంటి వాటికి ఎప్పుడుసమర్థించలేదని,అసలు నల్లారి వంశం నైజం కాదని అన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్ప డిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.రాజకీయ పార్టీలకు అతీతంగా ఏ పార్టీ వాళ్ళైనా సరే తప్పు చేస్తే ఉపేక్షించేది లేదని ఆయన తీవ్రంగా ఖండించారు. పార్టీలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధి, పై దృష్టి పెట్టి పీలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు.

వై యస్. రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా జరపాలి - చింతల

విశాలాంధ్ర-పీలేరు : మహాజననేత, మాజీ ముఖ్యమంత్రి, దివంగత వై యస్. రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని మాజీ శాసనసభ్యులు చింతల రామ చంద్రా రెడ్డి వైఎస్సార్‌సీపీ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు, వై యస్. అభిమా నులకు పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రా రెడ్డి పిలుపు ఇచ్చారు.నేడు సోమవారం దివంగత ముఖ్యమంత్రి, మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఉదయం 11:00 గంటలకు పీలేరు పట్టణం పి.యల్. ఆర్.అపార్ట్మెంట్ వద్ద సమావేశం ఉంటుందని తెలిపారు. వై యస్ ఆర్ విగ్రహాలకు విగ్ర హాలు లేని చోట వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాలని, పేదలకు అన్నదానం, ఆసుపత్రుల్లోని రోగులకు పాలు, బ్రెడ్ పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు.

చింత చెట్టు నరికేశారని పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర- రామ సముద్రం :అక్రమంగా చింత చెట్టు నరికి వేశారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు మండలంలోని అరికెల గ్రామానికి చెందిన మంజునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం మంజునాథ్ మాట్లాడుతూ తన తమ్ముడు ఆంజనేయులు అక్రమంగా చింత చెట్టు నరికి వేశాడని తనకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పాడు.

మదనపల్లిలో పేలిన ఐపి బాంబ్

రూ. 2.5 కోట్లకు యజమాని భాను ప్రకాష్ ఐపి మునిగిపోయామని లబోదిబోమంటున్న బాధితులు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె బాలాజీ ఆటో మొబైల్స్ స్పేర్ పార్ట్స్ వ్యాపారం చేసే యజమాని భాను ప్రకాష్ రూ. 2.5 కోట్లకు ఐపీ దాఖ లు చేశాడు. ఇందుకు సంబం ధించి న్యాయవాది తెలిపిన వివరాలు..... మదనపల్లి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ అనుకుని గత కొన్ని ఏళ్లుగా బాలాజీ స్పేర్ పార్ట్స్ అండ్ ఆటో మొబైల్స్ పేరుతో ఆటోమొబైల్ షాపు నిర్వహిస్తున్న భాను ప్రకాష్ స్థానికంగా ఉన్న సుమారు 34 మంది వద్ద రూ. 2.5 కోట్లు అప్పులు చేశాడు. వ్యాపారాల్లో నష్టాలు రావడంతో స్థానిక సబ్ కోర్టులో ఐపీ వేశాడు.

ధరణి హోటల్‌ను సందర్శించిన మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు : కలికిరి పట్టణంలోని నూతనంగా ప్రారంభించిన ధరణి హొటల్ ను సమైక్యాంధ్ర మాజీ ముఖ్యమంత్రి,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆదివారం సందర్శించారు. హొటల్ యజమాని, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి, ధరణి కుమార్ రెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం, శాలువాలతో ఘన స్వాగతం పలికారు.ఆయన మధ్యాహ్నం భోజనం రుచి చూశారు.ఇదే హొటల్ ప్రారంభ సమయంలో హాజరు కాలేక పోవడంతో ఆదివారం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు పాటించి ప్రజలకు నాణ్యమైన, ఆరోగ్య కరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు.ఉత్తమ సర్వీస్ అందించి ప్రజల మన్ననలు పొందాలని ఈ సందర్భంగా హొటల్ యజమాని సత్యనారాయణ రెడ్డి ను సూచించారు.ఈ కార్యక్రమంలోనల్లారి ఆనంద్ రెడ్డి, నల్లారి లక్ష్మీకర రెడ్డి, చంద్రకుమార్ రెడ్డి, కథం నిరంజన్ రెడ్డి, అమరనాదరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, దొరబాబు రెడ్డి యూత్, ఆనంద్ రెడ్డి,పులి వెంకట నారాయణ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గంగిరెడ్డి, చక్రపాణి, హరినాధ రెడ్డి, నారాయణ రెడ్డి, రాజారెడ్డి, సురేంద్ర రెడ్డి, చంద్రమౌళి, శివారెడ్డి, ప్రేమ్ సుదాకర్‌రెడ్డి, బిజెపి, టీడీపీ కార్యకర్తలు,నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర- మదనపల్లె: మదనపల్లె లో సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు కార్యక్రమం నిర్వహించే ఎస్వీఆర్ కళ్యాణ మండపం నందు ఆదివారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఉపాధ్యాయులతో సమావేశ మయ్యారు. ఈ సమావేశానికి మదనపల్లె నియోజకవర్గంలోని మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం మండ లాల పరిధిలో ఉన్న యం.ఇ.ఓ లు మరియు ఉపాధ్యాయ సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదని, భావి భారత పౌరులను తయారు చేసేది గురువులేనన్నారు. అలాంటి గురువులను గౌరవించాలని, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి రోజున ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గురుపూజోత్సవ మహోత్సవాన్ని మదనపల్లెలో ఘనంగా చేద్దామని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో యుటీఎఫ్ నాయుకులు జిల్లా గౌరవాధ్యక్షులు సుధాకర్ నాయుడు, హేమలత, గాలి రవీంద్ర, రామచంద్ర, యస్టియు నాయకులు మధు, రామా దేవి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

గౌని వారి విజయకుమార్ గౌడ్ హామీ

విశాలాంధ్ర-రామసముద్రం :తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రామసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ తెలిపారు మండలంలోని మినికి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త వెంకటరమణ మృతి చెందాడు దీంతో ఆదివారం విజయకుమార్ గౌడ్ వెంకటరమణ మృతదేహానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు మృతుడి కుటుంబానికి మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష పదివేల రూపాయలు అందజేయాలని సూచించడంతో మండల పార్టీ అధ్యక్షుడు మృతుని భార్య రత్నమ్మకు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నీ నమ్ముకున్న కార్యకర్త నమ్మకం వమ్ము కానీయమని తెలిపారు కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి బందిలి శివ పూల కుంట్లపల్లి శీనివాసులు శ్రీనాథ్ రెడ్డి రమణారెడ్డి ఎల్ శివ ద్వారకానాథ్ రెడ్డి ఐ టి డి పి అశోక్ చమ్మతదితరులు పాల్గొన్నారు

సంగీతం, సాహిత్యం పుట్టపర్తి నారాయణాచార్యులకు రెండు కళ్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్ట ణంలోని స్థానిక అగస్త్యేశ్వర ఆల యంలో ఆదివారం ఉదయం సర స్వతీ పుత్ర డాక్టర్ పుట్టపర్తి నారా యణాచార్యుల 33వ వర్ధంతి వేడుకలను పుట్టపర్తి సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్ర మణ్యం, ఉపాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసరెడ్డిలు ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జింకా సుబ్ర హ్మ ణ్యం మాట్లాడుతూ నారాయణాచార్యులు 14భాషలను నేర్చుకున్నారు. విశ్వ నాథ వారి ఏకవీర నవలను మలయాళంలోకి అనువదించారు. హిందీలో తులసీదాస్ రామాయణాన్ని కంఠస్థం చేశారన్నారు. ఉపాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సంగీత, సాహిత్య, నాట్య సంకేతాల కావ్యం శివ తాండవం. దానిని నారాయణాచార్యులు ప్రొద్దుటూరు అగస్త్యేశ్వరాల యంలో రచించడం మన అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ రవిశంకర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రభుకుమార్, రాష్ట్ర భాషా ఉపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య, ఉపాధ్యక్షులు సాయికుమార్, కోశాధికారి గంగాధర్, జిల్లా అధ్యక్షులు బత్తల వెంకటప్రసాద్, భాషోపాధ్యాయులు వారాధి మధు, సుధాకర్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టెంపో ఢీకొని స్కూటరిస్టుకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి :టెంపో బైక్ ను ఢీకొనడంతో ఓ యువకుడు తీవ్రంగా గాయ పడి అపస్మారకస్థితికి చేరుకున్నాడు. ఘటన పై ములకలచెరువు పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. బి. కొత్తకోట మండలం, గోళ్లపల్లెకు చెందిన శశికుమార్ (26) సొంత పనిమీద బైకులో ములకల చెరువుకు వెళుతుండగా, మార్గ మధ్యంలోని వేపూరికోట వద్ద ఎదురుగా వస్తున్న టెంపు స్కూటర్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాదితున్ని స్థానికులు గమనించి చికిత్స కోసం 108లో వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగయిన వైద్యం అందించి అతని ఆరోగ్యం కుదుటపడ లేదని డాక్టర్ల సలహా మేరకు కుటుంబీకులు అతన్ని అక్కడి నుంచి తిరుపతి రుయాకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లింగువా స్కిల్ సర్టిఫికేషన్‌ను అందుకున్న మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి అండ్ సైన్స్ నందు బి.టెక్ చదువుతున్న ఏడుగురు విద్యార్థులు ప్రతిష్ఠాత్మ కమైన కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ నిర్వ హించిన లింగువా స్కిల్ సర్టిఫికేషన్ ను అందుకున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్ తెలిపారు. ఈ ఫలితాలు భాషా సామర్థ్యాన్ని వివరించే అంతర్జాతీయ ప్రమాణమైన కామన్ యూరోపి యన్ ఫ్రేమ్‌వర్క్ ఆఫ్ రిఫరెన్స్ తో సమలేఖనం చేయబడ్డాయి అని, ఈఈఈ చివరి సంవత్సరము చదువుతున్న ఉదయశంకర్ రెడ్డి గంగిరెడ్డి, చివరి సంవత్సరం ఈ.సి.ఈ చదువుతున్న ముడిశెట్టి శివాని, అడపాల సత్యప్రియ, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ మూడవ సంవత్సరము చదువుతున్న కార్తీక్ సాయి, జెక్కులేటి కృష్ణ సాయి, తబ్బల మహేష్, సైబర్ సెక్యూరిటీ మూడవ సంవత్సరము చదువుతున్న ఓంకార్ గద్దలు సర్టిఫికేట్స్ అందుకున్నట్లు ఆయన అన్నారు. విద్యార్థులందరూ తమ పరీక్షలను బి2 లెవెల్‌తో ఉత్తీర్ణులు అయినట్లు ఆయన అన్నారు. ప్రతిష్ఠాత్మకమైన ఈ పరీక్ష లో ఉత్తీర్ణులు అయిన ఈ విద్యార్థులను కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ అథర్ సమీనా ఖాన్ తదితరులు అభినందనలు తెలియజేసారు.

6న జరిగే ఆందోళనను జయప్రదం చేయండి

గోడపత్రాల విడుదలలో వైఎస్ఆర్ జిల్లా సీపీఐ కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలి అని డిమాండ్ చేస్తూ సి.పి.ఐ. దేశవ్యాప్త ఆందోళన లో భాగంగా సెప్టెంబర్ 1 నుండి 5వరకు నియోజకవర్గస్థాయిలో 6న జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన జయప్రదం చేయాలని ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన గోడపత్రాలు విడుదల చేసిన ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయి. బియ్యం, పప్పులు, చింతపండు వంటి నిత్యావసర వస్తువులతోపాటు కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఏం కొనేట్టు లేదు. ఏం తినేట్టు లేదు. దీనికితోడు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా పెంచింది. పేదల ఆదాయం పెరగకుండా ధరలు విపరీతంగా పెరగడంతో ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారుతోందన్నారు. జన జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్న అధిక ధరలను అరికట్టి, పెరిగిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ.) జాతీయ సమితి పిలుపులో భాగంగా 2024 సెప్టెంబర్ 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు మన రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో సి.పి.ఐ. ప్రజాందోళనలను నిర్వహించనుంది. ఈ ఆందోళనలలో యావన్మంది ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటశివ, సుబ్బారెడ్డి సుబ్రమణ్యం, బాదుల్లా, భాస్కర్, టి.రామ్మోహన్ రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులను రుణ విముక్తులను చేయాలి : గాలిచంద్ర

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక రైతు సంఘం కార్యాలయం ముందు ఏఐకేఎస్ పథకా న్ని ఆవిష్కరిం చడం జరిగింది. ఈ సందర్భం గా రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు గాలి చంద్ర మాట్లాడుతూ ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా రైతుల కోర్కెల దినోత్సవం పురస్కరించుకొని పతాకాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతాంగం గత రెండు సంవత్సరాల నుండి సరైన వర్షాలు లేక వేసిన పంటలు చేతికి రాక అప్పుల పాలు కావడం జరిగింది అన్నారు కావున రైతులను రెండు లక్షల రూపాయలు వరకు రుణాలు మాఫీ చేసి రుణ భారం నుండి రైతులను గట్టెక్కించాలని డిమాండ్ చేశారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం తిరిగి నూతన రుణాలు ఇవ్వాలని, రైతు లు పండించిన పంటలకు మద్దతు ధర గ్యారెంటీ ఇవ్వాలని డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయడం ద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు రైతులు పొలాల్లో సాగుకు అవసరమైన ఎరువులు విత్తనాలు పురుగుమందులు 90% సబ్సిడీతో ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎంవి సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి మనోహర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు ఎస్.వెంకట్ శివ, సి సుబ్రహ్మణ్యం, కే బాదుల్లా, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ శంకర్ రెడ్డి, ఈ బాలచంద్రయ్య, సహాయ కార్యదర్శులు కొమ్ముది ఈశ్వరయ్య, పి చంద్రశేఖర్ రెడ్డి, టి రామ్మోహన్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు భద్రయ్య, కే నాగిరెడ్డి, కొండయ్య, సుబ్బారెడ్డి, గురువయ్య, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని మాచిరెడ్డి గారిపల్లి పంచాయతీ చిన్నవీడికిలో వెలసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామికి మండల ఎంపీపీ మూడే రాజమ్మ అధ్వర్యంలో ప్రతేక పూజలు చేసి,101 టెంకాయలు కొట్టి,కేకును కట్ చేశారు,ఈ సందర్భంగా ఎంపీపీ రాజమ్మ మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆయు ఆరోగ్యాలతో ఉండాలని,రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపిం చాలని పేర్కొన్నారు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1995, సెప్టెంబర్ 1న తొలిసారి ఏ సీఎంగా ప్రమాణం చేశారు, నాలుగున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లను అయన అధిగమించారు. 28 ఏళ్లకు ఎమ్మెల్యే, 30 ఏళ్లకు మంత్రి, 45 ఏళ్లకు సీఎం అయ్యారని ప్రస్తుతం 74 ఏళ్ళ వయసులో నాలుగోసారి సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు, ముందు చూపు కలిగిన నాయకుడిగా ప్రపంచ ఖ్యాతిని పొందారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ యస్టీ సెల్ ఉపాధ్యక్షుడు మూడే ఆనంద నాయక్,రాజంపేట పార్లమెంట్ యస్టీ సెల్ జయరాం నాయక్,బూత్ కన్వీనర్ వెంకటేష్, బాలాజీ నాయక్,పవన్ నాయక్, మహాదేవ నాయక్,రామ్ మోహన్, రవి,మంగేనాయక్,లక్ష్మా నాయక్, అంజి,చరణ్,కుటమి నాయకులు పాల్గొన్నారు.

అంజన్నకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-తొండూరు : తొండూరులో వెలసిన ఆంజనేయ స్వామికి శ్రావణమాసం చివరి రోజు అయినందున గ్రామం నందు ప్రజలు స్వామివారికి విశేషాలంకరణ చేసి పూజా కార్యక్రమాలు చేయడం జరిగింది గ్రామంలోని ఆంజనేయనికి 100 సంవత్సరాల పైగా ఉన్నటువంటి విగ్రహం అని ఎంతో ప్రాచుర్యం పొందినదిగా గ్రామ పెద్దలు మరియు ఆలయ పూజారి తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి కాయ కర్పూరం స్వామివారికి సమర్పించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం అనవాయితీగా వస్తున్న సంప్రదాయం అని ఈ సంప్రదాయాన్ని ప్రతి సంవత్సరము కూడా కొనసాగిస్తున్నామని పెద్దలు చెబుతున్నారు. తొండూరు గ్రామానికి చెందిన అరుణ్ కుమార్ రెడ్డి తండ్రి గంగిరెడ్డి వారుఆంజనేయ స్వామివారికి శఠగోపంవిరాళంగా అందించారు.

రైతులకు ఊరటనిస్తున్న వర్షాలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో సాగు చేసిన తమ పంట లను ప్రతికించు కోవాలని వర్షాల కోసం ఎదురు చూసిన రైతన్నలకు... గత మూడు రోజుల నుంచి కురుస్తు న్న వర్షాలవల్ల జిల్లాలో సాగుచేసిన పంటలకు ప్రయోజ నాలు కలుగుతున్నాయని జిల్లా వ్యవ సాయ అధికారి నాగే శ్వర రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కడప మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి డ్రోన్ల సహాయంతో పొలాలను పరిశీలలించి జిల్లాలో ఎటువంటి పంట నష్టం జరగలేదని తెలియచేశారు. వర్షాధార పంటలైన వేరుశనగ, పత్తి, కంది పంటలు తేమ ఒత్తిడి నుండి రక్షించబడతాయి. వర్షాధార పత్తి కంది పంటలలో రైతులు ఎరువులను చల్లుకోవాలి. వర్షాధార పంటలలో అనుబంధ నీటిపారుదలని నివారించవచ్చు. రైతులు మాఫి జొన్న విత్తనాలు వేసుకోవచ్చును. రబీ పంటలయినా శనగ, జొన్న కోసం సన్నాహక సాగు పద్ధతులు చేయవచ్చును. వరి పంటలో నేల లవణీయత మరియు పానికల్ మైట్ ప్రభావం తగ్గుతుంది. లవణీయత ప్రభావితమైన వరి పొలాల్లో 4-5 రోజుల విరామంతో రెండు సార్లు లీటరు నీటికి 2 గ్రా జింక్ సల్ఫేట్ మరియు 5 గ్రా యూరియా పిచికారీ చేయవలెను. వరిలో నర్సరీ ఎదుగుదల, పడ్లింగ్ చేయడానికి మరియు నాట్లు వేయడానికి తగిన పరిస్థితుల కారణంగా వరి ప్రాంత కవరేజీ మెరుగుపడుతుంది.

వైవియు ఇన్‌చార్జి వీసీ కృష్ణారెడ్డి ని తొలగించాల్సిందే: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలోని ప్రెస్ క్లబ్ లో అనైతిక కార్యకలాపాలకు పాల్పడిన యోగివేమన విశ్వ విద్యాలయం ఇన్చార్జి ఉప కులపతి ఆచార్య కె కృష్ణారెడ్డిని తొలగించాల్సిందేనని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)జిల్లా కార్యదర్శి గుజ్జుల వలరాజు అధ్యక్షులు కే శివశంకర్ డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనైతిక కార్యకలాపాలకు లైంగిక వేధిం పులకు పాల్పడిన వారు విద్యాసంస్థలలో ఉన్నత పదవులలో ఉండడం క్షమించరాని నేరమన్నారు ఆచార్యకే కృష్ణారెడ్డి గత ప్రభుత్వాండతో కృష్ణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గా ఉన్నప్పుడు అవినీతి అక్రమాలు అనైతిక కార్యకలాపాలకు పాల్పడ్డాడని గెస్ట్ హౌస్ లోనే అసాంఘిక కార్యకలాపాలు పాల్పడేవాడన్న ఆరోపణలతో ఏసీబీ విచారణ కూడా చేశారన్నారు, వైవియు ప్రిన్సిపాల్‌గా ఉన్నప్పుడు కొంత మంది మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం లైంగిక వేధింపులకు పాల్పడటం అనైతిక అరాచకాలకు పాల్పడ్డారన్నారు కృష్ణారెడ్డి అరాచ కాలతో ఎంతో మంది జీవి తాలు కుటుంబాలు చిన్నా భిన్నమయ్యాయి. ఆయన చేసిన అనైతిక అరాచకాలే మాట్లాడుతున్నామని అవన్నీ వాస్తవమేనన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా వై వి యు ఇచ్చిందన్నారు. గత నెల రోజులుగా ఆయన పైన లైంగిక ఆరోపణలు పైన విద్యార్థి సంఘాలు నిరసనలు చేస్తున్నా సిగ్గు శరం లేకుండా వి సి సీట్లో కూర్చొని ఉన్నారని ఏమాత్రం సిగ్గు శరం ఉన్న పదవికి మర్యాదపూర్వకంగా రాజీనామా చేసి పదవి నుండి వైదొల గాలన్నారు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తూ జిల్లా వ్యాప్తం గా తొలగించేంత వరకు గవర్నర్ కి లేఖలు పోస్ట్ కార్డు, ఈ మెయిల్స్, ఎక్కడి కక్కడ నిరసనలు జిల్లా వ్యాప్తంగా నిర్వహి స్తామని అన్నారు కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు అరుణ్ కుమార్, తేజ అక్కిరానంద్ చంద్ర అశోక్ రాజేష్ నరసింహ మస్తాన్ గణేష్ ఫహీద్ షరీఫ్ సాయి పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తొలి సారి ప్రమాణ స్వీకారం చేసి నేటికి ముప్పై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు సిఎం చంద్రబాబు కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు 1995, సెప్టెంబర్ 1న తొలిసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎంగా ప్రమాణం చేశారన్నారు. ఈ క్రమంలో నేటికీ ముప్పై ఏళ్ళు దిగ్విజయంగా ప్రజా మన్ననలు పొందుతూ మన రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. నాలుగున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్ళు ఆయన అందుకున్నారు అన్నారు. 28 ఏళ్లకు ఎమ్మెల్యే, 30 ఏళ్లకు మంత్రి, 45 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ప్రస్తుతం ఆయన 74 ఏళ్ల వయసులో నాలుగోసారి సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని అన్నారు. ఈ రాజకీయ ప్రస్థానంలో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని మనసారా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం సిఎం చంద్రబాబు సారథ్యంలో మన రాష్ట్రంలో సువర్ణ పరిపాలన కొనసాగుతున్నట్లు అన్నారు.

టిడిపి శ్రేణుల సంబరాలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురంలో పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి సతీమణి మారెడ్డి లతారెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగించి ఒకటో తేదీ నాటికి 29సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేక్‌కట్ చేశారు. 1995 సెప్టెంబరు ఒకటో తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు అధికార బాధ్యతలు చేపట్టారు. 29సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తిచేసుకుని 30ఏట అడుగు పెడుతున్న చంద్రబాబుకు అంతా మంచి జరగాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు కోరారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు, శ్రీనాథ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.